# "మల్లెపూవు వికసించింది"

రచన:
"శ్రీ సాయి శ్రీ"

కృష్ణానది పొంగి పొరలుతుంది. దూరముగా రెండువైపుల కొండలు, మధ్య అస్తమిస్తున్న సూర్యుడు, అడ్డముగా ఐన్నులు. కార్లు మనుషులు వగైరాలతో హడావిడిగావున్న వంతెన, "కూ" అని గిబెడుతున్న రైలుఇంజన్ శబ్దముతో మనోహరంగావుంది. రామమూర్తి తన స్కెచ్‌పుస్తకములోకి సాధ్యమైనంత వరకు ఆ దృశ్యాన్ని ఎక్కించాడు.

ఇంటికిచేరుకొని, ముఖం కడుగుక్కొని వెనదిరిగాడు వంటగదివైపు,

"ఛా! అదేమిటే అక్కా? కాఫీలో నీళ్ళుకల్పి యిస్తున్నావ్?"

"పనిపాటలు లేకుండా బొమ్మలు గీచుకుంటూ తిరిగేవాడికి చిక్కటికాఫి ఎలావస్తుంది?"

"చిన్నబావకేం అఖిలభారత కీర్తి వుంది!"

"ఉందిలే తప్పెడు! నాగ్గేళ్ళక్రింద ఏదో ఒక బహుమతియిచ్చారు. ఈయన పనిపాటలేకుండావున్నా యింత తిండి పడేస్తున్నారు మీబావ! చదువుకు ఎంతైందో తెలుసా? ఐదువేలు! వెలగపెట్టింది బి. కామ్. ఇంకా ఉద్యోగము లేదు. ఎన్నిరోజు లీ దండుగతిండి!" అంటూ విసవిస భర్తగదిలోకి వెళ్లింది రాధ అతన్ని నిద్రలేపటానికి.

రామమూర్తి కి మాటలు ములుకుల్లాగ తగిలాయి! వదినె కెంత అక్కసుంది! అవును! ఉద్యోగం రాలేదు. ఎన్నిటికో ప్రయత్నించి విఫలుడైనాడు. మూర్తి ఆలోచనలో మునిగిపోయాడు.

"ఏంబావా? అలా శిలాప్రతిమలాగ నిలబడిపోయావు. ఏదైనా చిత్రం గీయపోతున్నావా? కాఫీత్రాగి ఆలోచించుకుందువుగాని." అన్నది సుశీల.

మూర్తి నిండుగా నవ్వాడు. సుశీల తనచేతిలోని కాఫి అందించపోయింది. మూర్తి దూరంగావున్న కాఫి అందుకున్నాడు.

"రాంబావా! అదివద్దు! ఇదితీసుకో" సుశీల మధనపడింది. చిన్నబావకు జరిగే అన్యాయంచూచిన ఏ మరదలు బాధపడదు?

"ఫర్వాలేదు సుశీ! ఈకాఫీ నాకోసం తయారుచేయబడినది. అది నీకోసం. ఎవరికోసం చేయబడినదివారే త్రాగాలి! దానికికారణంవుంది. అది నీకుతెలుసు" అంటూ కాఫీ పూర్తిచేశాడు మూర్తి. ముఖముమీద దోబూచులాడుతున్న అతనిజుట్టు అందముగావుంది. చిన్నబావ గదివైపు పోతున్నాడు. అతనినే చూస్తుంది సుశీల. అనురాగమయి!

"చూచారా! అందరికి ఒకేసారి కాఫి కల్పానుగదా! తనకు కాఫీనీళ్ళు కల్పి యిచ్చానని....ఏదో వ్యాఖ్యానం చేస్తున్నాడు మీతమ్ముడు. ఛా! ఎంతచేసినా మెప్పులేదు...." కలహకంఠి!

అప్పుడే నిద్రలేచివస్తున్న కృష్ణమూర్తికి ఇది చాల వినుగుపుట్టించింది. "ఏమిటే వెధవగోల! తెల్లవారగనే కాకుల్లాగ...."

"అంతా నన్ను ఆడిపోసుకొనేవారే!" అన్నది రాధ చీరెకొంగుతో ముక్కుతుడుచుకుంటూ.

"ఏంరాసంగతి?...." అన్నాడు కృష్ణమూర్తి తమ్మునివైపుచూస్తూ.

"ఏంలేదుబావ! అక్క...." అని చెప్తున్న చెల్లెల్ని, "నువ్వూరుకోవే! పెండ్లికానిదానివి! ఎంత చదువుకున్నా మొగవారిసంగతులకు పోగూడదు"అని నోటుకుక్కేసింది రాధ.

"ఛీ! ఛీ! వదిన మరదులకు ఒక్కక్షణం పడదు! మీలో ఎవరో ఒకరు ఈ యిల్లు వదిలితేగాని శాంతివుండదు! ఎలాగో తగలడండి!" కోపంతో ఆతను రైల్వేస్టేషనుకు వెళ్ళాడు. ఆయనకు మంగళగిరి కాలెండరింగ్ ఫాక్టరీలో వుద్యోగం.

ఆ యింటిలో పొగ రాజుకుంది. మంటలులేవటం ఎంతసేపు?

* * *

ఆ సంఘటనతో రామమూర్తి మనస్సు వికలమైంది. అన్న మంచివాడే! కాని వదినెకు తనమీద నిష్కారణవైరం! సుశి తనతో సరదాగా మాట్లాడటంకూడ ఆమెకు కోపహేతువే! అతని ఆలోచనలతో సంబంధములేని మద్రాసు మెయిల్ విజయవాడస్టేషన్ దద్దరిల్లేటట్లు అరిచింది. దీపాలకాంతిలో కాలవప్రక్కన, స్టేషన్‌యార్డుకు దగ్గరగావున్న ఆంధ్రకేసరి విగ్రహము గంభీరంగావుంది. ఇంద్రకీలాద్రి పర్వతముమీదవున్న కనకదుర్గ తల్లికి మనస్సులోనే నమస్కరించాడు. కృష్ణానదీ నీలికాంతుఞ మనసారచూచాడు: ఈ సౌందర్యము తనకు దూరం అయిపోతున్నది. అతని అది తీరనివేదన.

* * *

లోకముపోకడ వేరు! అనుకున్నదంతా అలాగే జరగదు, మద్రాసులో అతనికి అంతసులభముగా వుద్యోగము దొరకలేదు.

రత్తయ్యకంపెనీ కోడంబాకములో పేరుమోసినది. సునిమా బానర్లు, పోస్టర్లు అతనికంపెనీలో తయారైతేనే చిత్రం శతదినోత్సవము చేసుకుంటుందని సినీపక్షులవాక్కు! కన్నయ్య, మన్నారు అతనిక్రింద పనిచేసేవారు. ఇద్దరు అన్నదమ్ములు. వారికి ఒక్కొక

విద్యలో ప్రత్యేకత! ఉష్మడిగా ముగ్గురు బొమ్మలు ఒకరితర్వాత ఒకరు తీర్చి దిద్దుతారు. రత్తయ్య పైమెరుగులు చేస్తాడు. మూర్తిపని అక్కడ లెక్కలు వగైరాపనులు చూడటం. రంగులు కొనటం. ఏదో జీవనాధారం! "గుడ్డిలో మెల్లశ్రేష్ఠ!" అంతే!

ఈ రోజుల్లో ప్రతిరంగములో పోటి పోటిలు ఎక్కువ. చిత్రపరిశ్రమలో తరుచు అది నాట్యంచేస్తుంటుంది. ఒక కథను ఇద్దరు నిర్మించారు పోటీలుపడి. "చిట్టెమ్మ పెండ్లి", చిట్టెమ్మ కల్యాణం" అన్న పేర్లతో చిత్రాలుతీశారు. గుర్రప్పందాలలాగే కీచులాట మొదలైంది. పత్రికల్లో ప్రకటనలదగ్గర్నుంచి, విడుదలతేదిదాకా పోటిపడ్డారు. గిజిగాని గూడులాంటిదిది.

ఇది రత్తయ్యకంపెనీలోకూడా ప్రాకింది. బేరం వేలంపాటలాగ పెరిగింది. మొట్టమొదట తనదగ్గరికివచ్చిన "చిట్టెమ్మ కల్యాణం" వారికి చిత్రాలు గీచియిచ్చింతర్వాత రెండోవారికి వేస్తానన్నాడు రత్తయ్య. అతనిమాటలు రుచించలేదు వాళ్లకు. మీసము మెలమెలవేసి, డబ్బు పారపోసి మన్నారు, కన్నయ్యలను కొనేశారు. ప్రతిఫలంగా మరురోజు ఆదేవీధిలో కన్నయ్య అండ్ మన్నార్ కంపెనీ వెల్సింది.

రత్తయ్యకు రెండుచేతులు విరిగినట్లు అయింది. చిన్నప్పటినుంచి దిక్కులేని వారైన ఆ అన్నదమ్ములను చేరతీసి, యింతవాళ్ళగా చేసినందుకు నమ్మకద్రోహులైనారు. అతనికి చేయి ఆడలేదు.


"రత్తయ్యగారు! నా చిన్న మనవి వినండి! చిత్రకళలో నాకు ప్రవేశముంది. ఒకబానరు నేను పూర్తిచేస్తా. మీకు నచ్చితే మిగతవి...."

"ఏమిటి? నిజంగానా?...." అని రత్తయ్య ఎగిరి గంతేశాడు. మూర్తివేసే తీరు అతన్ని ఆశ్చర్యాంబుధిలో ముంచేసింది. అతని హస్తలాఘవముచూచి రత్తయ్య మురిసిపోయాడు.

"ఇక మీరు దిద్దవల్సింది బాకీ వుంది" అన్నాడు మూర్తి.

"మూర్తీ! నిన్ను దేవుడు నాదగ్గరికి పంపాడు! నేను నిన్నుగుర్తించలేడిప్పటి దాక. నీచిత్రం దిద్దేశక్తి నాకులేదు. ఆద్రోహులు చేసిన దానికి నాకు చింత లేదు...."

ఉద్యోగధర్మంమీద అతనుమంగళగిరిఫాక్టరీని చూడటానికి వెళ్ళాల్సివచ్చింది. అతని అన్న అక్కడే వుద్యోగముచేసేది అతనిమనస్సు దడదడలాడింది.



నుకు ఇంటర్వ్యూకు ఢిల్లీకి రమ్మని వచ్చింది. నెల తిరక్కముందే మూర్తి డిప్యూటి డైరెక్టరు–డిజైన్సుగా కేంద్ర సేవాకేంద్రములో నియమించబడ్డాడు. నెలకు ఏడొందలచిల్లర జీతము.

అయినా మొట్టమొదట ఆశ్రయమిచ్చిన రత్తయ్యను మర్చిపోలేడు.

ఆరోజు సాయంత్రానికి పాతబోర్డు తీసేసి, "రత్తయ్య అండ్ మూర్తి" అనే కొత్తబోర్డు కట్టాడు రత్తయ్య. రత్తయ్య మూర్తి భాగస్తులైనారు.

"చిట్టెమ్మ కల్యాణం" తాలూకు చిత్రాలతో జీవకళ వుట్టిపడుతుంది. "చిట్టెమ్మ పెండ్లి బొమ్మలు జీవకళలేక వెలాతెలాపోయాయి! రత్తయ్య మూర్తుల పేర్లు మ్రోగిపోయాయి!

*   *   *

అదృష్టము అడవిలోవున్నా కల్సి వస్తుంది! పూనుపోక వేసిన అప్లికేష

"కృష్ణమూర్తిగారు! మీరు ఎన్నో సంవత్సరాలుగా చేసినసేవను మేము మర్చిపోలేము. ఇది కంపినీవ్యవహారం దయకు వ్యక్తిగత అభిమానాలకు తావు వుండదు. అఖరుసారిగా మానేజింగ్ డైరెక్టరుచెప్పింది మీకుచెప్పాను. రేపు ఆఫీసుటైంకు రెండువేల అయిదొందలు జమకట్టాలి. వెళ్ళిరండి!"

లోపలికి అడుగుపెడుతున్న మూర్తికి ఈ మాటలు విన్పించాయి! తలవంచుకొని వెళ్తున్న అన్ననుచూచి అదిరిపోయాడు. మనస్సు తరుక్కుపోతుంది.

"మీరు కొంచం విసుగ్గా వున్నట్లున్నారు"

"హల్లో గుడ్‌మార్నింగ్‌సార్! రాండి ఏదో ఆఫీసుగొడవలు! కాషియర్ కొంత మొత్తాన్ని భార్య జబ్బుకు వాడుకున్నారు...."

"అలాగా....ఎంతనష్టం మీకు....?" మూర్తిగొంతు వణికింది.

"రెండున్నరవేలు....పాపం అతనూ మంచివాడే!....ఇంటిలోని కష్టాలవల్ల పాపం!" మానేజరు సానుభూతిచూపించాడు.

మూర్తిమనస్సు వికలమయింది. మూరెళ్ళక్రింద....

* * *

మంగళగిరి పానకాలరాయుని గుడి గోపురం చాల ఎత్తుగావుంది. నీలి ఆకాశంలో నక్షత్రాలు మిణుకుమంటున్నాయి! కొండమీద గుడిలోని దీపాలు, గంటలు కనిపిస్తున్నాయి, వినిపిస్తున్నాయి! ప్రకృతి ఆహ్లాదముగావుంది.

ఇదిచూచి ఆనందించటానికి మనస్సు దగ్గర్లోలేదు. రైలు విజయవాడకు బయలుదేరింది. అదేరైలులో అన్నదమ్ములు ప్రయాణము చేస్తున్నారు. ఒకర్నొకరు చూచుకోలేదు.

రాత్రి భారంగానే గడిచింది. ఆఫీసులో అడుగుపెట్టాడుకృష్ణమూర్తి. వధ్యశిల చేరుకున్నట్లుంది అతనివాలకం!

మేనేజరు గదిలో అడుగువేసాడు. "రాండి! కూర్చోండి కృష్ణమూర్తిగారు! మంచివార్ని దేవుడు చల్లగాచూస్తాడు." అన్నాడు మేనేజరు. పోలీసు ఆఫీసరును చూస్తానేమో అని అనుకున్న కృష్ణమూర్తి ఆశ్చర్యపడిపోక ఏంచేస్తాడు?

"మీరు ఇంక నిశ్చింతగా పని చూచుకోవచ్చు. నిన్న డిప్టీడైరెక్టరు మూర్తిగారువచ్చారుగా! మద్రాసునుంచి మనఫాక్టరీ చూడటానికి....ఆయన తన ఎంతదయ అనుకున్నావ్?"

"ఆయన...."

"మీసంగతివిని డబ్బు ఆయన ఇచ్చారు. మీకు వుత్తరంకూడా."

ఉత్తరం విప్పాడు కృష్ణమూర్తి.

"ఈనాటికి మీఋణం లేశమయినా తీర్చుకోగలందులకు సంతోషిస్తున్నాను. ఈ చెక్కు మీ అవసరాలను తీరిస్తే అంతకంటే కావల్సిందిలేదు. వదినకు ఆరోగ్యము దేవుడు ప్రసాదించుగాక!"

ఇట్లు,
తమ్ముడు.

మూడువేలరూపాయల చెక్కు గాలికి రెపరెపలాడింది. "తమ్ముడూ" అని అతని పెదిమెలు వ్యర్థప్రయత్నము చేసాయి పల్కటానికి.

"సార్! నన్ను క్షమించాలి? అతనే మాతమ్ముడు....నేను దూరంచేసుకున్న రత్నం....అతను ఎక్కడదొరకుతాడో"

"ఓ అలాగా! మద్రాసుమెయిలులో ఈ రాత్రి వెళ్లుతాడు. నిన్న బందరుకు వెళ్లాడాయన కలంకారి పరిశ్రమను చూడటానికి...."

సెలవుతీసుకొని కృష్ణమూర్తి బయటికి పరుగెత్తాడు.

* * *

"నీకుచేసిన ద్రోహానికి...."

"చాల్లేవదిన! నీ ఆశీర్వాదమే నన్ను యింతవాణ్ణిచేసింది. గతం మర్చిపోవటము మంచిది."

"మన సంసారములోని మబ్బులు విడిపోయాయి. ఇంక మిగిలివున్న సుశీల భారంతప్ప...."

రామమూర్తి సుశీలవైపు చూచాడు. పెండ్లికూతురులాగ తలవంచుకుందామె. సిగ్గుతో తోటవైపు పారిపోయింది.

"రేపు....వచ్చేనెల ఆభారముకూడ వాడే తీరుస్తాడు. ఏంరా తమ్ముడూ?"

సమాధానములేదు. తమ్ముని ముఖములో చిఱునవ్వు వెల్సింది. అదీ జవాబుగా!

మబ్బులులేని ఆకాశములో సుధాకరుడు చిఱునవ్వులు వొలకపోస్తున్నాడు. మల్లెపూలు విరగపూసివున్నాయి! మల్లెచెట్టుక్రింద సుశీలనుచూచి "ఏం సుశీ! నేనంటే నీకిష్టమేనా? లేక...." అన్నాడు చిన్నబావ.

"నాతో ఒక్కమాటైనా చెప్పకుండా పారిపోవటం బాగాలేదు" అన్నది బుడ్డిమూతితో.

"ఇకనుంచి నీ అజ్ఞలేంది ఈఘటం కదలదులే! ఇదో ఒట్టు" అని చేతిలో చేయివేశాడు. మల్లెపూలు సాక్ష్యంగా తలలూచాయి! సుశిముఖము వికసించింది.

★


# సిప్పిలినో

దీని సేవవలన తీరునట్టి వ్యాధులు. మేహ పొడలు, మేహ వ్రణం, మేహ వాయువు, మేహ జ్వరం, నలుపు, తెలుపు, ఎరుపు, మేహములు, గ్రంధి, తీట, గుంటపుండ్లు, నయముకాని వ్రణములు, కంఠమాల, తొడలో కలుగునట్టి అరటి పూవువంటి గడ్డలు, తామర, తిమ్మిర వాయువు, మేహ పగుళ్లు, శుక్ల మూత్రము, మధుమేహము ఇటువంటి సకల వ్యాధులను గ్యారంటీగా గుణపరచును. స్త్రీ పురుషులు వాడవచ్చును 20 పూటలమందు రూ. 3=50 న.పై.

ధనలక్ష్మి అండ్ కో.,
త. పె. నెం. 1376, మద్రాసు-1.